క్లుప్తంగా

నిజాయితీ వార్తలకు 'సాక్షి'గా నిలవాలి

- సాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



ములుగు: నిజాయితీగల వార్తలకు సాక్షి దినపత్రిక నిదర్శనంగా నిలవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సాక్షి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీతక్క ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో సర్క్యులేషన్ పరంగా దుసుకెళ్తున్న సాక్షి రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెంది ప్రజల పక్షాన నిలవాలని కోరారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు రకాల సమస్యలపై వార్త కథనాలు వెలువడిస్తుందని, వాటిని ఎప్పటికప్పుడు పరిగణలోనికి తీసుకొని పరిష్కరిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధ్రువతార, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పత్రికను ఇంటి పత్రికగా ఆదరిస్తూనే ఉన్నామని అన్నారు. డీసీసీ అధ్యక్షుడు అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, శానబోయిన అశోక్, తిరుపతి పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఏటూరునాగారం: భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురంలో చోటు చేసుకుంది. ఎస్సై తాజొద్దీన్ కథనం ప్రకారం.. ఆకులవారిఘణపురం చెందిన గంజి రంజిత్ (32) భార్య స్వాతి గొడవపడి పినపాక అయిన తల్లిగారింటికి వెళ్తుంది. 15 రోజులు గడిచినప్పటికీ రావడం లేదని మనోవేదనకు గురై ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరివేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇరుగుపొరుగు చూసి పోలీసులకు తెలపడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని రంజిత్ మృతదేహాన్ని పోస్టుమానర్టానికి తరలించారు.

చికిత్స పొందుతున్న యువతి మృతి

ఏటూరునాగారం: వెంకటాపురం(కె) మండలం వీరభద్రవరం గ్రామానికి చెందిన సోయ మల్లీశ్వరి(21) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మల్లీశ్వరికి తల్లిదండ్రులు లేకపోవడంతో అదే గ్రామంలోని పెద్దమ్మ పెద్దనాన్న వద్ద ఉంటుంది. తరుచూ తెల్లం వరుణ్ అనే యువకుడితో ఫోన్ మాట్లాడుతుందని గుర్తించిన పెద్దమ్మ మందలించింది. దీంతో ఈనెల 23న ఏటూరునాగారం క్రాస్‌రోడ్‌లోని మలుపు వద్ద పురుగుల మందు తాగి పడిపోవడంతో సామాజిక ఆస్పత్రికి తరలించామన్నారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందిందని ఎస్సై తెలిపారు. పెద్దనాన్న చంటిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి..

వాజేడు: మండల పరిధిలోని ప్రగళ్లపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన తాటి బాబూరావు(57) ఆదివారం మృతి చెందాడు. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. వెంకటాపురం(కె) మండలం బర్లగూడెం గ్రామానికి చదిన తాటి బాబూరావు వాజేడు మండల పరిధిలోని మొరుమూరు వద్ద ఉన్న పొలం పనులను చూసుకుని తన ద్విచక్ర వాహనంపై శనివారం రాత్రి సమయంలో ఇంటికి వెళ్తున్నాడు. ప్రగళ్ల పల్లి గ్రామ శివారులో వెంకటాపురం(కె) మండలంలోని ఉప్పేడు వీరాపురం గ్రామానికి చెందిన దుర్గం అప్పారావు ద్విచక్ర వాహనంతో వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. దీంతో బాబూరావు కింద పడగా అతని తలకు బలమైన గాయం కావడంతో వెంకటాపురం(కె) వైద్యశాలకు తీసుకెళ్లి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ వైద్యం చేస్తుండగా బాబూరావు మృతి చెందాడు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

వెంకటాపురం(ఎం): జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ గిరిబాబు



గోవిందరావుపేట: తహసీల్దార్ కార్యాలయంలో..



వాజేడు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



వెంకటాపురం(కె)లో..



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, కాలనీల్లో, చౌరస్తాలల్లో, పలు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

- సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



మంగపేట: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ భద్రు



మంగపేట: జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రవీందర్



వాజేడు: సొసైటీ వద్ద..



గోవిందరావుపేట: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ



కన్నాయిగూడెంలో..



ఏటూరునాగారం: ఎంపీడీఓ కార్యాలయంలో..



కన్నాయిగూడెం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్



ములుగు రూరల్: ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాల ఆర్సీఓ కార్యాలయంలో..



చల్వాయి 5వ బెటాలియన్‌లో..



మంగపేట: పోలీస్ స్టేషన్‌లో..



ఏటూరునాగారం: జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో..



ఎస్ఎస్ తాడ్వాయి: జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబు



ఎస్ఎస్ తాడ్వాయి: కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



ఎస్ఎస్ తాడ్వాయి: బీజేపీ ఆధ్వర్యంలో..



ములుగు రూరల్: బీజేపీ ఆధ్వర్యంలో..



ఏటూరునాగారం: కాంగ్రెస్ కార్యాలయం వద్ద..



ఏటూరునాగారం: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



దేవగిరిపట్నం మైనారిటీ గురుకుల పాఠశాలలో..



ఏటూరునాగారం: దేశనాయకుల వేషధారణలో..



కన్నాయిగూడెంలో..



గోవిందరావుపేట: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



గోవిందరావుపేట: కాంగ్రెస్ కార్యాలయంలో..

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించాలి



ములుగు రూరల్: దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు అందిస్తున్న మంత్రి సీతక్క



ఏటూరునాగారం: జూకీ మిషన్‌ను అందజేస్తున్న మంత్రి సీతక్క

- మంత్రి సీతక్క

ములుగు రూరల్: సమాజంలో దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని బండారుపల్లి గిరిజన భవన్‌లో దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం నింపేందుకు జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాలను అందించామని అన్నారు. వైకల్యం ఉన్నవారిని సమాజంలో ఆత్మగౌరవంగా జీవించేలా చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. జిల్లాలో అర్హులైన 467 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి రూ.63 లక్షల విలువ గల పరికరాలను అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా సంక్షేమ అధికారి శిరీష, అలింకో సంస్థ ప్రతినిధి శివసాయి, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, డీఎస్పీ రవీందర్, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పెద్దబోయిన శ్రీనివాస్, పూజారి మాణిక్యం పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

ఏటూరునాగారం: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా ములుగులో ఐటీడీఏ ద్వారా పలువురు గిరిజన మహిళలకు స్వయం ఉపాధి కోసం శమంతకమణికి జూట్ బ్యాగ్ తయారు చేయుటకు జూకీ మిషను అందజేశారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కొత్తగూడా లో ఉన్నటువంటి మోడల్ స్పోర్ట్స్ స్కూల్లోని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. వాయిస్ ఫోర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఐటీడీఏ ఏటూరునాగారం ఆరు జిల్లాల్లో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో 7, 8వ తరగతిలో చదువుతున్నటువంటి విద్యార్థులకు కమ్యూనికేషన్, ఆరోగ్యం, వ్యక్తిగత పరిచయాలు గురించి తరగతులు నిర్వహించుకునేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఒప్పంద పత్రాలను మంత్రి నిర్వాహకులకు అందజేశారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఇద్దరికీ చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, ఎస్‌ఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ



ఎస్ఎస్‌తాడ్వాయి: మంజూరు పత్రం అందజేస్తున్న అదనపు కలెక్టర్ మహేందర్‌జీ



ఏటూరునాగారం: ఇందిరమ్మ ఇంటి అర్హత పత్రాన్ని అందజేస్తున్న వసంత శ్రీనివాస్



కన్నాయిగూడెం: కంతనపల్లిలో మంజూరు పత్రాలతో లబ్ధిదారులు



వెంకటాపురం(కె)లో..

- అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

ఎస్ఎస్ తాడ్వాయి: సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్‌జీ అన్నారు. ఆదివారం మండలంలోని అంకంపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఇందిరమ్మ ఇళ్లు, రైతుల భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి పథకాలు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ, మండల స్పెషల్ ఆఫీసర్ దేవరాజు, ఎంపీడీఓ సుమన వాణి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబు, వ్యవసాయ శాఖ ఏఓ శ్రీధర్, ఏపీఓ శ్రీధర్‌రావు, ఏఈఓ దుర్గాప్రసాద్, ఆర్‌ఐ సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి శారద పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఏటూరునాగారం: అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇతర ప్రభుత్వ పథకాలలో భాగంగా ఆదివారం మండలంలోని ముల్లకట్ట గ్రామంలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంపీడీఓ రాజ్యలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజ లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం, తహసీల్దార్ గుర్రం జగదీశ్వర్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఎస్సై తాజొద్దీన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, ఎంపీఓ కుమార్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

వాజేడు: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని సొసైటీ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు గ్యారంటీలకు సంబంధించిన హక్కు పత్రాలను ఆదివారం మండల పరిధిలోని టేకులగూడెంలో లబ్ధిదారులకు అందించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ముఖ్య అతిథిగా సొసైటీ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య, మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు హాజరై ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులకు సంబంధించిన హక్కుపత్రాలను అందించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ సంక్షేమ పతకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డీటీ సత్యనారాయణ, ఆర్ఐ కుమారస్వామి, ఏపీఓ రాజు తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని రాచపల్లి పంచాయతీలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చెపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అధికారులు లంఛానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచపల్లి గ్రామంలో ప్రజా సంక్షేమ పథకాల ప్రారంభ సభను నిర్వహించారు. ఈ సభలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎంపికైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఎంపీఓ హనుమంతరావు, పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహనరావు తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని కంతనపల్లిలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గ్రామంలో అధికారులు ప్రారంభించారు. తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీఓ అనిత, ఏఓ మహేష్ తదితరులు ఉన్నారు.

పేరు రాలేదని ఆందోళన చెందొద్దు

- జిల్లా అదనపు కలెక్టర్ సంపత్‌రావు

మంగపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందుతాయని జిల్లా అదనపు కలెక్టర్ సంపత్‌రావు అన్నారు. మండలంలోని పూరేడుపల్లిలో నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జాబితాలో పేరు రాలేదని ఎవరుకూడా అందోళన చెందొద్దని సంక్షేమ పథకాల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ భద్రు, ఎంపీఓ మమత, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, ఏఓ చేరాలు, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్యాయం జరిగిందంటూ గ్రామస్తుల నిరసన

ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో అర్హులైన తమకు అన్యాయం జరిగిందంటు సుమారు 50 మంది లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామసభలో 112 మంది లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారని, 41 మంది లబ్ధిదారులకు మాత్రమే ఇళ్లు మంజూరు అయినట్లుగా పత్రాలు పంపిణీ చేశారని ఇళ్లు మంజూరీ అయిన వారిలో అనర్హులు ఉన్నారని ఆరోపిస్తు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కొందరు స్థానికులు మంత్రి సీతక్కకు ఫోన్‌చేసి అర్హులైన తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరినట్లు సమాచారం. దీంతో మంత్రి సీతక్క, ఉన్నాతాధికారులు గ్రామంలో నిరుపేదలు పూరిగుడిసె, గుడిసెలపై టార్పాలీన్ కప్పుకుని నివసించే అందరికి ఇళ్లు మంజూరీ చేయాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో హుటాహుటిన అధికారులు సాయంత్రం పూరేడుపల్లికి చేరుకుని రాత్రి 07 గంటల వరకు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకుని పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్న 10 మందిని ప్రత్యక్షంగా పరిశీలించి ఇళ్ల మంజూరీ పత్రాలను అందచేశారు.



ఇంటిని పరిశీలించి మంజూరుపత్రం అందజేస్తున్న అదనపు కలెక్టర్ సంపత్‌రావు

పాఠశాలకు టీవీ బహూకరణ



దాతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ములుగు రూరల్: మండలంలోని అబ్బాపూర్ ప్రాథమిక పాఠశాలకు హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన శ్రీకాంత్–మాధవి దంపతులు రూ.60 వేల విలువ గల టీవీ బహూకరించారు. ఈ సందర్భంగా దాత శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు సర్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు టీవీని బహూకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.